# కర్నూలు । నంద్యాల వార్త

12 డిసెంబర్ , 2023 మంగళవారం పేజీలు 4


## వైఎస్ఆర్ లా నేస్తం కింద జూనియర్ లాయర్లకు నగదు జమ

### - ఆర్థియ సహాయాన్ని సద్వినియోగం చేసుకోండి : జిల్లా కలెక్టర్



**నంద్యాల, డిసెంబరు 11, ప్రభాతవార్త:** కొత్తగా న్యాయవాది వృత్తిలో ప్రవేశించిన జూనియరు న్యాయవాదులు వారి వృత్తిలో స్థిరపడేవరకు ప్రోత్సహించేందుకు వైఎస్ఆర్ లా నేస్తం ద్వారా ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమున్ పేర్కొన్నారు. సోమవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అర్హులైన జూనియరు లాయర్లకు నెలకు రూ.5వేల చొప్పున రూ.7.98కోట్లు వారి ఖాతాలో జమ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లాలోని కలెక్టరేట్‌లోని వీసీ హాల్ నుండి కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమున్, ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా, మార్క్‌ఫెడ్ ఛైర్మెన్ పీపీ.నాగిరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే తొగురు ఆర్థర్, ఏపీఎస్‌పీడీసీఎల్ డైరెక్టర్ శశికళారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 98మంది జూనియరు న్యాయవాదులకు నెలకు రూ.5వేల చొప్పున రూ.29.40లక్షలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 18మంది లాయర్లకు రూ.5.40లక్షలు, బనగానపల్లెలో 18మందికి రూ.5.40 లక్షలు, డోన్‌లో 15మందికి రూ.4.50లక్షలు, నందికొట్కూరులో ఇద్దరికి రూ.60వేలు, నంద్యాల నియోజకవర్గంలో 37మందికి రూ.11.10లక్షలు, పాణ్యం నియోజకవర్గంలో ఒకరికి రూ.30వేలు, శ్రీశైలం నియోజకవర్గంలో 7మందికి రూ.2.10లక్షలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు జూనియరు లాయర్లు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పద్మనాభతీర్థుల మధ్యారాధన వేడుకలు

- పీఠాధిపతి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**మంత్రాలయం, డిసెంబర్ 11, ప్రభాతవార్త:** కర్ణాటక రాష్ట్రంలోని నవబృందావన ంలో వెలసిన శ్రీ పద్మనాభతీర్థుల మధ్యారాధన వేడుకలు సోమవారం ఘననంగా జరిగాయి. మంత్రాలయం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా శ్రీ పద్మనాభతీర్థుల మూల బృందావనానికి వేకువ జామునుండే ప్రత్యేక పూజలు చేశారు. సుప్రభాతసేవ, నిర్మల విసర్జన సేవ, మహా మంగళ హారతి, పుష్పవృష్టి, మహా అభిషేకం తదితర పూజలు నిర్వహించారు. అనంతరం మూలరాములకు విశేష పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులకు పురోహితులు, పండితులచే ప్రవచనాలు అందించారు. పీఠాధిపతి భక్తులకు అనుగ్రహ సందేశం ఇచ్చారు. ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులకు పీఠాధిపతి తప్త ముద్రధారణ చేసి, ఫల, పుష్ప, మంత్రాక్షితలిచ్చి ఆశీర్వదించారు.



# కార్తిక సోమవారంతో.. పోటెత్తిన మల్లన్నక్షేత్రం..!

- శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు
- భక్తులతో కిక్కిరిసిన పాతళగంగ.. నదిలో దీపాలు వదులుతున్న భక్తులు

**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబర్11, ప్రభాతవార్త :** శ్రీస్వామిఅమ్మవార్ల దర్శన బాగ్యం కోరకు భక్తులు పెద్ద ఎత్తున శ్రీశైలంకు తరలివచ్చారు. భక్తులు వేకుజాముననే పాతళ గంగమ్మ వద్ద పుణ్యస్నానాలు అచరించి మ్రొక్కులు తీర్చుకుంటూ ఆలయ గంగందర మండపం వద్ద కార్తిక దీపాలని వెలిగిస్తూ భక్తి శ్రద్దలతో తమను చల్లాగా చూడు స్వామి అంటూ మల్లన్న స్వామిని మనసార వేడుకుంటున్నారు. క్షేత్రంలో ఎక్కడ చూసిన భక్తి పారవశ్యంతో మురిసిపోతున్నారు.

**దర్శనం ఏర్పాట్లు:** కార్తికమాసంలో ప్రభుత్వ సెలవుది నాలు, కార్తిక సోమ వారాలు మరియు కార్తికపౌర్ణమి రోజులలో భక్తులు అధిక సంఖ్యాలో క్షేత్రానికి చేరుకోవడం జరిగింది. భక్తులందరు సంతృప్తి కరంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు వీలుగా దర్శన ఏర్పాట్లు చేయడం జరిగింది.

**సిబ్బందికి ప్రత్యేక విధులు:** భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయా సదుపాయాలను కల్పించేందుకై దేవస్థానం పర్యవేక్షకులకు, ఇతర సిబ్బందికి ప్రత్యేక విధులను కేటాయించడం జరిగింది. దేవస్థానం ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు రెడ్డివారి చక్రపానిరెడ్డి, కార్యనిర్వహణాదికారి పెద్దిరాజు ఎప్పటికప్పుడు దర్శనం క్యూలైన్లను, ఆర్జిత క్యూలైన్లు ఆలయ ప్రాంగాణాన్ని పరిశీలిస్తు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. దర్శనం ఏర్పాట్లు:-కాగా భక్తుల రద్దిని దృష్టిలో పెట్టుకోని వేకువజామున గం.3.00లకు ఆలయ ద్వారాలు తెరచి, ప్రాతకాల పూజల అనంతరం వేకువజామున

• వివరాలు 2లో







శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో కార్తికా నాల్గవ సోమవారం కావడంతో భక్తులతో శ్రీశైల క్షేత్రం పులకించింది. భక్తులు వేకువజాము నుండే అధిక సంఖ్యాలో ఆలయాన్ని సందర్శించారు. కార్తికమాసంలో ప్రభుత్వ పెలవుదినాలు, కార్తిక సోమవారాలలో భక్తులు అధిక సంఖ్యాలో క్షేత్రానికి చేరుకోవడం జరిగింది. భక్తులందరు సంతృప్తికరంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు. ఎక్కడ చూసిన ఓంకార నాధంతో అద్యాత్మికత ఉట్టిపడుతుంది.క్షేత్రంకు నలువైపుల భక్తజనసందోహంతో కిక్కిరిసిపోయింది.





## స్పందన అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య**



**కర్నూలు, డిసెంబర్ 11, ప్రభాతవార్త :** జగనన్నకు చెబుదాం - స్పందన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్బంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం - స్పందన అర్జీలు రీ ఓపెన్ కాకుండా అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించడం తో పాటు స్పష్టంగా ఎండార్స్మెంట్ అందచేయాలని సూచించారు. నిర్ణీత గడువులోపు అర్జీలను పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జే సీ తో పాటు డి ఆ ర్వో మధు సూదన్ రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అర్జీలను స్వీకరించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఉరుకుంద నూతన ఈఓగా.. బాధ్యతల స్వీకరణ

**కౌతాళంరూరల్, డిసెంబర్11, ప్రభాతవార్త;** మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఉరుకుంద ఈరన్నస్వామి ఆలయంలో నూతన ఈఓగా రామాంజనేయులు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ముందుగా ఈరన్నస్వామి వారి ఆలయంలో పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆయన తన కార్యాలయంలో సంతకం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి, దర్శనార్థం వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానని చెప్పారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా తనదృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉరుకుంద ఈరన్నస్వామి ఆలయ చైర్మన్ నాగరాజుగౌడ్, ఆలయ సిబ్బంది ఉన్నారు.



## బేతంచెర్లలో ఆర్థిక మంత్రి బుగ్గన సుడిగాలి పర్యటన..!

- శేషారెడ్డి సీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ
- బిల్లసర్గం గుహల పనులను త్వరితగతిన పూర్తి చేయండి
- క్రీడా పోటీల్లో రాణించిన విద్యార్థులను అభినందించిన మంత్రి



**బేతంచెర్ల, డిసెంబర్11, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సోమవారం బేతంచెర్ల పట్టణంలో సుడిగాలి పర్యటన చేయడం జరిగింది. ముందుగా స్థానిక శేషారెడ్డి సీహెచ్‌సీ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యశాలలోని బాలింతలను వైద్యసేవలు అందుతున్న తీరును అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం వైద్యులతో మాట్లాడుతూ సిబ్బంది కొరత, వైద్య చికిత్సలకు అవసరమైన పరికరాల కొరత తదితర వాటిని గురించి ఆరా తీయడం జరిగింది. కావాల్సిన వైద్యపరికరాలు, సిబ్బందికి సంబంధించిన సమాచారాన్ని తన దృష్టికి తెస్తే వాటిని వెంటనే పరిష్కరిస్తానని వైద్యులు హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం పట్టణంలోని శ్రీనగర్ కాలనీ, సంజీవనగర్, హనుమాన్ నగర్, జంగాలపేటలో పాదయాత్రగా పర్యటిస్తూ కార్యకర్తలను పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే ఆయా కాలనీల్లో శుభకార్యాలు జరిగిన నాయకులు, కార్యకర్తల ఇంటికి వెళ్లి వారిని అభినందించడం జరిగింది. అనంతరం కనుమకిందికొట్టాల వద్ద ఉన్న బిల్లసర్గం గుహలను రూ.2.5కోట్లతో పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్న పనులను ఆర్థిక మంత్రి పరిశీలించారు. పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. జనవరి చివరి నాటికి పనులను పూర్తి చేయాలని గుత్తేదారులను, అధికారులను ఆదేశించడం జరిగింది. అలాగే స్థానిక పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు గేమ్స్ అండ్ స్పోర్ట్స్ రీజనల్ మీట్‌లో చెస్, పరుగు పందెం, టేబుల్ టెన్నిస్‌ల్లో అత్యుత్తమ ప్రదర్శనచేసి మొదటిస్థానం కైవసం చేసుకున్న విజేతలను మంత్రి అభినందించడం జరిగింది. క్రీడల వల్ల శారీరక ధృఢత్వం, మానసిక ధృఢత్వం ఏర్పడి చదువుల్లో రాణించవచ్చున్న విషయాన్ని విద్యార్థులు గుర్తించాలని ప్రతిభ కనబరిచే విద్యార్థులను ప్రోత్సహించేలా చర్యలు చేపట్టాలని ప్రిన్సిపాల్ రాజేష్‌కు మంత్రి సూచించారు. అలాగే బేతంచెర్లకు చెందిన ఇస్రో సైంటిస్ట్ సలీంబాషాను ఆర్థిక మంత్రి బుగ్గన రాజే ంద్రనాథ్‌రెడ్డి ప్రశంసించారు. ఇస్రోలో డాక్టర్ సలీంబాషా లీడ్ సైంటిస్ట్‌గా పనిచేయడం బేతంచెర్లకు గర్వకారణమని మంత్రి కొనియాడారు. ప్రజలందరూ భవిష్యత్తు సైంటిస్ట్‌ల కోసం పిల్లలకు చిన్నప్పటి నుంచే ఐఐటీ, ఎన్ఐటీ వంటి విద్యాసంస్థల్లో చదివించేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. సలీంబాషా తల్లిదండ్రులు మీరం సాహెబ్, వహీదా దంపతులను మంత్రి అభినందించడం జరిగింది. ఆయనతోపాటు ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు బాబుల్‌రెడ్డి, సురేంద్రనాథ్‌రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి, మంత్రి ఓఎస్టీ ప్రతాప్‌రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వరరెడ్డి, సీఐ ప్రీతమ్‌రెడ్డి, మండలస్థాయి అధికారులు, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహానంది క్షేత్రంలో భక్తుల రద్దీ



**మహానంది, డిసెంబరు 11, ప్రభావార్తః** కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా భక్తులు క్షేత్రానికి అధిక సంఖ్యలో తరలివచ్చారు. వేకువజాము నుంచే క్షేత్రానికి భక్తులు స్వామి అమ్మవార్ల దర్శనార్థం క్యూలైన్లలో బారులు తీరారు. స్వామిఅమ్మవారిని దర్శించుకున్నారు. కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో కార్తీకదీపాలు వెలిగించారు.

## నైపుణ్యాలను మెరుగుపరుచుకొని ఎంచుకున్న క్రీడలో రాణించాలి

**కర్నూలు న్యూసిటి, డిసెంబరు 11, ప్రభాతవార్తః** క్రీడాకారులు తమలో దాగివున్న నైపుణ్యాలను మెరుగుపరుచుకొని తాము ఎంచుకున్న హ్యాండ్‌బాల్ క్రీడలో రాణించాలని యువ పారిశ్రామిక వేత్త, కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ టీజీ భరత్ అన్నారు. సోమవారం హ్యాండ్‌బాల్ కర్నూలు డిస్ట్రిక్ అసోసియేషన్ అధ్వర్యంలో నగరంలోని అవుట్‌డోర్ స్టేడియం నందు 46వ జాతీయస్థాయి బాలుర నేషనల్ హ్యాండ్‌బాల్ శిక్షణా శిబిరాన్ని పారి శ్రామికవేత్త టీజీ భరత్ ముఖ్య అతిథిగా హాజరయి ప్రారంభించారు. ఈసందర్భంగా టీజీ మాట్లాడుతూ క్రీడాకారులు క్రమశిక్షణతో అంకితభావంతో సాధన చేస్తే తాము అనుకున్న లక్ష్యాలను అధిరోహించవచ్చున్నారు. క్రీడాకారులు సంక్షేమం కోసం టీజీ సంస్థలు ఎల్లప్పుడు ముందుంటాయన్నారు. ప్రభుత్వాలు క్రీడాకారుల సంక్షేమం కోసం మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. అనంతరం సిటికేబుల్ మేనేజరు మహేష్‌శెట్టి హ్యాండ్‌బాల్ కర్నూలు డిస్ట్రిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా.రుద్రారెడ్డి మాట్లాడుతూ జనవరిలో రాజస్థాన్‌లో జరిగే 46వ జాతీయస్థాయి జూనియర్ హ్యాండ్‌బాల్ నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టు మంచి ఫలితాలను సాధించాలని అకాంక్షించారు. కార్యక్రమంలో క్యాంపు శిక్షకులు కీర్తి వెంకటేష్, ప్రభాకర్, రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి మంచికంటి అవినాష్‌శెట్టి, జిల్లా ప్రైవేట్ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం చిన్న సుంకన్న, సీనియర్ హ్యాండ్‌బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.



## వైఎస్సార్ లా నేస్తం ద్వారా ఆర్థిక సహకారం

**135 మంది జూనియర్ న్యాయవాదుల ఖాతాలో రూ.40.50 లక్షలు జమ - జిల్లా కలెక్టర్ డా.జి.సృజన**



**కర్నూలు, డిసెంబరు 11, ప్రభాతవార్త :** వైఎస్సార్ లా నేస్తం పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ న్యాయవాదులకు ఆర్థిక సహకారం అందజేయడం జరిగిందని అందులో కర్నూలు జిల్లాలో 135 మంది జూనియర్ న్యాయవాదులకు రూ.40,50,000 బ్యాంకు ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు. సోమవారం వైఎస్సార్ లా నేస్తం పథకం ద్వారా 2023-24 సంవత్సరానికి సంబంధించి నెలకు రూ.5వేలు చొప్పున జూలై 2023 నుంచి డిసెంబరు 2023 వరకు ఆర్థిక సహకారం అందించారు. ఆరు నెలలకు సంబంధించిన రెండవ విడత నగదు మొత్తాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి బటన్ నొక్కి జూనియర్ న్యాయవాదుల ఖాతాల్లో జమ చేశారు. వైఎస్ఆర్ లా నేస్తం ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో కర్నూలు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, నగర మేయర్ బివై.రామయ్య, కర్నూలు శాసనసభ్యులు హఫీజ్ ఖాన్, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైఎస్ఆర్ లా నేస్తం పథకం ద్వారా న్యాయ విద్య పూర్తి చేసుకున్న జూనియర్ న్యాయవాదులు న్యాయవృత్తిలో నిలదొక్కుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్టైఫండ్ రూపంలో ఆర్థిక చేయూత అందిస్తుందన్నారు. ఈ పథకం ద్వారా అర్హులైన వారికి నెలకు రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందన్నారు. అందుకుగాను 2023-24 సంవత్సరానికి సంబంధించి కర్నూలు జిల్లాలో ఉన్న 135 మంది జూనియర్ న్యాయవాదులకు ఆరు నెలలకు గాను నెలకు రూ.5వేలు చొప్పున ఆరు నెలలకు రూ.30వేలు రెండవ విడత స్టైఫండ్ నగదును అందజేస్తున్నామన్నారు. నగర మేయర్ బివై.రామయ్య మాట్లాడుతూ జూనియర్ న్యాయవాదులు పడుతున్న ఇబ్బందులను వైఎస్.జగన్ మోహన్ రెడ్డికి పాదయాత్రలో యువ న్యాయవాదులు తెలియజేయడం జరిగిందని, సదరు అంశాన్ని ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు న్యాయ వృత్తిలో నూతనంగా అడుగుపెడుతున్న యువ న్యాయవాదులకు ఆర్థిక సహాయం అందజేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఎస్సార్ లా నేస్తం పథకాన్ని ప్రవేశపెట్టి ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, నగర మేయర్ బివై.రామయ్య, కర్నూలు శాసనసభ్యులు హఫీజ్ ఖాన్ రూ.40.50 లక్షల మెగా చెక్కును జూనియర్ న్యాయవాదులకు అందించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు సూర్యనారాయణ రెడ్డి, షాషవలి, డిఎల్డిఓ బాలకృష్ణ, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## ఓవర్ హెడ్ ట్యాంకు పనులను పరిశీలించిన.. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె, డిసెంబర్11, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని యాగంటిపల్లె గ్రామంలో రూ.32లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణ పనులను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సోమవారం పరిశీలించారు. ట్యాంకులో మంచినీటిని నింపడానికి బనగానపల్లె టౌన్ నుండి విద్యుత్ సరఫరాను అందించేటట్లు చర్యలు తీసుకోవాలని యాగంటిపల్లె బండి బ్రహ్మానందరెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు. అందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ టౌన్ నుండి విద్యుత్ సరఫరా చేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ ప్రసాదరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, కళాధర్‌రెడ్డి, సుధాకం రెడ్డి, శివరామిరెడ్డి, సర్వేపల్లె శివారెడ్డి, సర్వేపల్లె వెంకట రెడ్డి, మారం ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## రమణీయంగా నేలబిళం మల్లేశ్వరస్వామి.. తిరుణాల మహోత్సవం..!

**- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాటసాని, జెడ్పీ చైర్మన్**

**కొలిమిగుండ్ల, డిసెంబర్11, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం నేలబిళం మల్లేశ్వరస్వామి తిరుణాల మహోత్సవం సోమవారం వైభవంగా సాగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కార్తీకమాసం కడ సోమవారం పురస్కరించుకుని ప్రతి ఏటా జరిగే మల్లేశ్వరస్వామి కళ్యాణోత్సవం, తిరుణాల మహోత్సవం వైభవంగా నిర్వహించారు. తిరుణాల మహోత్సవాన్ని పురస్కరించుకుని తాడిపత్రి ఆర్టీసీ డిపో నుండి నేలబిళం క్షేత్రంలోకి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి ఆధ్వర్యంలో దాతల సహకారంతో పెద్దఎత్తున భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర వ్వహించారు. ఈ కార్యక్రమానికి బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ సాంప్రదాయాలతో వారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బందార్లపల్లె గ్రామ సర్పంచ్ వెంకటశివారెడ్డి, ఇటిక్యాల శేఖర్‌రెడ్డి, కోరుమానుపల్లె రామకృష్ణారెడ్డి, ఓబయ్య, అబ్దుల్లాపురం కొండయ్య గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.





## హత్యపై.. అనుమానాలెన్నో..!

- మిస్టరీని ఛేదించడంలో పోలీసుల ఉదాసీనతపై గుసగుసలు..
- ఉద్దేశ్యపూర్వక హత్యనా.. లేక ఒప్పందపు హత్యనా..
- హత్య చేయడం ఒకరి చేత కాదంటున్న ప్రజల్లో సందేహాలు..
- ముగింపులేని అరెస్ట్‌తో పలు విమర్శలు చేస్తున్న ప్రజలు..



**కోసిగి, డిసెంబరు 11, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కోసిగిలో గత పది రోజులు క్రితం జరిగిన యువకుడి హత్యపై అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి.. కోసిగిలోని గాంధీనగర్ కాలనీకి చెందిన జిల్లెడాకుల నాగరాజు అనే యువకుడిని అదే వీధికి చెందిన చేపల నాగిరెడ్డి అలియాస్ చేపల రాజు అనే మరో యువకుడు హత్య చేసినట్లు పోలీసులు కేసు నమోదు చేసుకుని నాగరాజును అరెస్ట్ తమ ఉదాసీనతను చాటుకున్నారు.. కాగా హత్య గావింపబడిన జిల్లెడాకుల నాగరాజు, హత్య చేసిన చేపల నాగరాజులు ఒకే వయసు కలిగిన వారు కావడంతో.. హత్య చేస్తున్న సమయంలో..

2లో

# హత్యపై అనుమానాలెన్నో..

**(మొదటి పేజీ తరువాయి ) :** ఇరువురి మధ్య కాస్తా తోపులాట జరిగి ఉండోచ్చు.. లేదా పారిపోవడానికి ప్రయత్నించవచ్చని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.. అయితే హత్య చేసిన విధానాన్ని పరిశీలిస్తే పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి.. హత్యకు పాల్పడింది ఒక్కరేనా.. లేక పలువురా అనే సంశయంను ప్రజలు వెలిబుచ్చుతున్నారు..ఇక పోలీసులు హత్య కేసును కేవలం హతుడు మహిళల పట్ల కేవలం అసభ్యకరంగా ప్రవర్తించినందుకే కోపంతో చేపల నాగరాజు హత్య చేసినట్లు కేసును నమోదు చేసి చేతులు దులుపుకున్నట్లు పలు విమర్శలు వినిపిస్తున్నాయి.. అయితే హత్య చేసేంత స్థాయిలో హతుడి ప్రవర్తన ఉన్నదా.. లేక హతుడుపై ఏదైన కక్ష సాధింపు ఉంటుందేమోనని గ్రామస్తులు గుసగుసలాడుతున్నారు.. ఇక హత్య గావింపబడిన జిల్లెడాకుల నాగరాజు ఇంటి బాధ్యతను మోస్తూ కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న నేపథ్యంలో ఈ హత్య జరగడం విశేషం..హత్య జరిగింది ఉద్దేశ్యపూర్వకమైనదైతే ఇరువురి మధ్య భారీ ఘర్షణలు గానీ, దాడులు గానీ జరిగినట్లు, పోలీసు స్టేషన్‌లో ఇరువురిపై ఎప్పుడు కేసులు నమోదైనట్లు కూడా కనిపించడం లేదు.. మరి ఈ హత్య ఉద్దేశ్య పూర్వకంగా జరిగిందా.. లేక ఒప్పందపు హత్యగా జరిగిందా అనేది తేల్చాల్సిన పోలీసులు ఒక్కడిపైనే హత్య కేసు నమోదు చేసి అరెస్ట్ చేయడం గమనార్హం.. మరికొన్ని కోణాల్లో ఈ హత్య మిస్టరీని ఛేధిస్తే మరి కొన్ని నిజాలు తెలియవచ్చునని ప్రజలు చెవులు గిల్లుకుంటున్నారు.. ఇక హత్యకు సంబందించి చేపల నాగరాజును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడంతో ముగింపులేని కేసుగా కనిపిస్తోంది..ఇద్దరు కూడా ఒకే కాలనీకి చెందిన వారు కావడంతో ఇరువురి మధ్య చంపేంత కక్షలు లేవని కాలనీ వాసులు తెలుపుతుండగా పోలీసులు మాత్రం ఇది కేవలం మహిళల పట్ల దురుసుగా ప్రవర్తించినందుకే హత్య జరిగిందని చెప్పుతున్నారు.. అంతేకాక హతుడు జిల్లెడాకుల నాగరాజు క్యారెక్టర్ బాగాలేదని, బయటకు కనిపించేంత మంచివాడు కాదని పోలీసులు తెలుపతుండగా కాలనీవాసులు మాత్రం మృతుడు జిల్లెడాకుల నాగరాజుకు ఎలాంటి చెడు అలవాట్లు లేవని, ఇంటి నుండి బయటకు వస్తే పనికి వెళ్తాడని, పని నుంచి నేరుగా ఇంటికి వచ్చి ఇంట్లోనే ఉంటున్నట్లు వాదన.. దీంతో చేపల నాగరాజు అరెస్ట్ వెనుక దాగిఉన్న వారిని బయటకు తీసుకురావాలని, పోలీసులు నాగరాజును అరెస్ట్ చేయడంతో గ్రామంలో ఎక్కడ చూసినా పోలీసుల తీరుపై విమర్శలు వినిపిస్తున్నాయి..అయితే అరెస్ట్ చేసిన తరువాత కేసు ఇంకా ముగింపు కాలేదని, విచారణ కొనసాగుతుందని, జరిగిన హత్య వెనుక దాగి ఉన్న నిజాలను బయటకు తీస్తామని పోలీసులు చెప్పడంతో ప్రజల్లో కాస్తా ఆందోళన కలుగుతున్నట్లు తెలుస్తోంది.. ఇక అరెస్ట్ చేసిన జిల్లెడాకుల నాగరాజు కుటుంబ సభ్యులు మాత్రం తన కుమారుడికి ఏమి తెలియదని, ఎవరైన రెచ్చగొట్టి ఉంటారని, లేకపోతే తన కుమారుడు ఎక్కడికి వెళ్లేవాడు కాదని వాదిస్తున్నారు..హత్య కేసుపై కోసిగి ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.. ఏది ఏమైనా ఈ హత్య కేసును ముగింపు ఉంటుందా లేకా ఎలాంటి మలుపులు తిరుగుతుందో కేసు తెగేదాకా ఎదురు చూడాల్సిందే..

## పెండేకల్ ఆర్ఎస్‌లో హాస్టల్ భవనాన్ని నిర్మించండి

:- విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్

**తుగ్గలి, డిసెంబరు 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెండేకల్ ఆర్ఎస్‌లో హాస్టల్ భవనాన్ని నిర్మించాలని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రాంకొండ వినోద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు అల్తాఫ్, ఏఐవైఎఫ్ తాలుక ప్రధాన కార్యదర్శి హనుమేష్‌లు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన తుగ్గలిలోని తహశీల్దార్ కార్యాలయం నందు విద్యార్థి సంఘాల నాయకులు ధర్నాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండేకల్లు ఆర్ఎస్‌లో హాస్టల్‌ను అద్దె భవనంలో కొనసాగిస్తున్నారన్నారు. అద్దె భవనంలో హాస్టల్ కొనసాగిస్తుండడంతో విద్యార్థులకు సరైన తాగునీటి సౌకర్యం లేక నానా అవస్థలు పడుతున్నారన్నారు. దీంతో పెండేకల్లు ఆర్ఎస్‌లో హాస్టల్ సొంత భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు చిరంజీవి, ఏఐఎస్ఎఫ్ మోహన్, రాము, రంగస్వామి, సుల్తాన్, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## కళాకారుడు నరసప్పకు రాష్ట్రస్థాయి అవార్డు

**ఆస్పరి, డిసెంబరు 11, ప్రభాతవార్త :** జాతీయ సాంస్కృతిక సంగీత సాహిత్య సమ్మేళన తెలుగు వెలుగు జాతీయ పుష్కరాల మహోత్సవం సందర్భంగా విజయవాడలో సాహిత్య వేదిక అవార్డుల మహోత్సవాన్ని నిర్వహించారు. ఆస్పరి మండల పరిధిలోని తురవగల్లు గ్రామానికి చెందిన కురువ నరసప్పకు సోమవారం విజయవాడలో తెలుగు వెలుగు జాతీయ పుష్కారాన్ని సంబంధిత అధికారులు అవార్డు ప్రధానం చేశారని తెలిపారు. ఆయన గ్రామాల్లో ఎన్నో కళాత్మక నాటికలు కోలన్లు ప్రదర్శించారని ఆయన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం అవార్డు ప్రకటించడంతో మండలంలో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా కళావృత్తినే నమ్ముకుని పనిచేస్తున్న నరసప్ప కురువకు మండల ప్రజలు బాసటగా నిలవడంతో ఆయన ఆనందానికి అవధులు లేవు. ఈ సందర్భంగా తన గురువు రాంపల్లి వెంకటేశ్వర స్వామికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి గడపకు సంక్షేమ పథకాలు

:-వైసిపి మండల అధ్యక్షులు భీంరెడ్డి

**మంత్రాలయం, డిసెంబర్ 11, ప్రభాతవార్త:** ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ప్రతిఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని వైసిపి మండల అధ్యక్షులు భీంరెడ్డి, ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డిలు అన్నారు. సోమవారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలోని రాఘవేంద్రపురంలో ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలోని ప్రతి ఇంటికి తిరిగారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇంటిస్థలాలు రాలేదని పలువురు నాయకుల దృష్టికి తెలిపారు. రెండవ విడతలో అందరికీ ఇంటి స్థలాలు మంజూరుచేసి న్యాయం చేస్తామన్నారు. కాలనీలో రూ.లక్షలతో సిసిరోడ్డు వేసినట్లు తెలిపారు. రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో మరోమారు ఎంఎల్ఏగా బాలనాగిరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైస్ ఎంపిపి రాఘవేంద్ర, ఉప సర్పంచ్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకమాసంలో ప్రతియేటా బన్నూరు వంశీయులు అన్నధానం



**పగిడ్యాల, డిశంబరు 11. ప్రభాతవార్త :** పగిడ్యాల మండల కేంద్రమైన పగిడ్యాల శివాలయంలో కార్తీకమాసం ఆఖరి సోమవారం బన్నూరు వంశీయులు అన్నధానం చేశారు. ఆలయంలో బన్నూరు అపురూపరెడ్డి, మౌనిష నూతన దంపతులు అభిషేకం, ప్రత్యేక పూ జలు చేశారు. నంతరం అన్నధానం చేశారు. 1999వ సంవత్సరంలో అన్నధానం చేసేందుకు బన్నూరు వంశీయులు శ్రీకారం చుట్టారు. కీ.శే. బన్నూరు సుబ్బారెడ్డి, కీ.శే. బన్నూరు శివారెడ్డి, కీ.శే. వెంకటరెడ్డి, కీ.శే. రామకృష్ణారెడ్డి, కీ.శే. నారాయణరెడ్డి. కీ. శే. రామచంద్రారెడ్డి మృతి చెందినా కార్యక్రమం కొనసాగిస్తున్నారు. కార్తీకమాసం చివరి సోమవారం అన్నధానం చేస్తూ వస్తున్నారు. ప్రతిసంవత్సరం అన్నధానం చేయాలనీ 1999లో నిశ్చయించుకుని ఒక నిధిని ఏర్పాటు చేశారు. వారి తల్లిదండ్రులు మృతి చెందినావారి కుమారులు మనుమలు పెద్దలు ఏర్పాటు చేసిన నిధిద్వారా ప్రతి సంవత్సరం కార్తీకమాసం ఆఖరిసోమవారం అన్నధానం చేస్తూవస్తున్నారు. 25సంవత్సరాలుగా అన్నధానం చేస్తూవస్తున్నారు. ఈ కార్యక్రమానికి సమీప గ్రామాలప్రజలు పాల్గొనడంతోపాటు ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్నఅధికారులు ,సిబ్బంది, అన్నివర్గాల ప్రజలు కులమతాలకు అతీతంగా పాల్గొనడం గమనార్హం. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బివి. రమణ, తహశీల్దార్ భారతి, ఎంఈఓ పి. సుభాన్, ఎంఈఓ -2, మురళీమోహన్‌రెడ్డి, ఈఓఆర్డి నాగేంద్రయ్య, జెడ్పీటిసి పుల్యాల దివ్య, మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, మండల ఉపాధ్యాక్షురాలు పల్లె అరుణమ్మ, వైసిపి నాయకులు పల్లె సత్యనారాయణరెడ్డి, సర్పంచ్ పెరుమాలశేషన్న, బన్నూరు వంశీయులు శ్రీధరెడ్డి, దేవోత్తమరెడ్డి, వేమారెడ్డి, మురళీధరెడ్డి, రాజశేఖరెడ్డి, చంద్రారెడ్డి, జయరామిరెడ్డి, రాజశేఖరెడ్డి, యశ్వంత్‌రెడ్డి, అభిషేక్‌రెడ్డి, రాజకీయ పార్టీలకు అతీతంగా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. బన్నూరు వంశీయులను సన్మానించిన నందికళాశాల యజమాన్యం : పాతిక సంవత్సరాలుగా కార్తీకమాసం అఖరి సోమవారం అన్నధానం చేస్తున్న బన్నూరువంశీయులను ఘనంగా సన్మానం చేశారు. పుల్యాల రామచంద్రారెడ్డి, శ్రీధర్, రమేష్‌రెడ్డి, లాయర్ సత్యం, శేఖరెడ్డి, ఉమెన్‌రైట్స్ శ్రీధర్‌రెడ్డి, పల్ల శివారెడ్డి, పాల్గొన్నారు.

## స్పందనకు అధికారులు కరువు

**హొళగుంద, డిసెంబరు 11, ప్రభాతవార్త :** స్పందన కార్యక్రమానికి అధికారులు కరువయ్యారని గ్రామప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం తలపెట్టిన స్పందన కార్యక్రమానికి పలువురు అధికారులు డుమ్మా కొట్టారు. తహశీల్దార్ హుసేన్‌సాబ్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు శిభారాణి, విద్యాధికారి జగన్నాథంలు హాజరయ్యారు. మరో ఇద్దరు అధికారులు రిజిస్టర్‌లో సంతకాలు చేసి వెళ్లిపోయారు. దీంతో స్పందన కార్యక్రమంలో అధికారులు లేకపోవడంతో ప్రజలు నిరాశ చెందారు. సమస్యలు చెప్పుకుందామని గ్రామీణ ప్రాంతాల నుండి వస్తే అధికారులు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పందనకు రాని అదికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై తహశీల్దార్ హుస్సేన్‌సాబ్‌ను వివరణ కోరగా స్పందన రిజిస్టర్‌లో ఎంపిడిఓ, ఈఓఆర్డి సంతకాలు చేసి వెళ్లిపోయారని మిగతా అధికారులు ఎవరూ హాజరు కాలేదని తెలిపారు.

## శైవక్షేత్రాల్లో మారుమోగిన శివనామస్మరణం

**బండిఆత్మకూరు, డిసెంబరు 11, ప్రభాతవార్తః**

మండలంలోని శైవక్షేత్రాల్లో ఓం. నమఃశివాయ నామస్మరణతో శైవక్షేత్రాలు మారుమోగాయి. నల్లమల అటవీప్రాంతంలో వెలసిన ఓంకారం, కృష్ణనంది, శివనంది శైవక్షేత్రాల్లో కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. చెరువుల్లో, కోనేటిలో స్నానాలు చేసి శివాలయాల్లో మహిళలు కార్తీకదీపాలను వదిలారు. భక్తి శ్రద్ధలతో రావి, ఉసిరి చెట్ల వద్ద కార్తీకదీపాలు వెలిగించారు. ప్రముఖ పుణ్యక్షేత్రం ఓంకారక్షే త్రం భక్తుల కళకళ నెలకొంది. ఆలయ ప్రాంగణంలో వెలిసి పంచబుగ్గల కోనేరులో మహిళలు పుణ్యస్నానాలు అచరించి గంగాఉమా సమేత సిద్ధేశ్వరస్వామి వార్లకు ప్రతే ్యక పూజలు నిర్వహించారు. అమ్మవార్లకు వివిధ పూజలు, అభిషేకాలు చేసి భక్తులు తమ మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అవరణలో మహిళలు కార్తీకదీపాలు వెలిగించారు. తరువాత నల్లమల కొండపై వెలిసిన బ్రహ్మ, విష్ణు మహేశ్వరలను భక్తులు కాలిమార్గం ద్వారా వెళ్లి స్వామివార్లకు ప్రతే ్యక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. శైవక్షేత్రాల యందు ఆలయ నిర్వాహకులు, ఆలయ ధర్మకర్తలు ఉచిత భోజనవసతి కల్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఎస్ఐ మల్లిఖార్జున గట్టిగా పోలీస్‌బందోబస్తు నిర్వహించారు. సంతజూటూరు గ్రామం నందు కాశిరెడ్డినాయన్న అన్నసత్రం నందు భక్తులకు సుబ్బరాయుడు, నాగేంద్రరెడ్డి, డి కృష్ణారెడ్డి, చీకటి వెంకటేశ్వర్లు, చెన్నయ్య, మనోహర్‌లు భక్తులకు ఉచితభోజనవసతి ఏర్పాట్లు చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ నాగప్రసాద్, ఓంకారం ఆలయ చైర్మన్ విశ్వనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

**ఆలూరు, డిసెంబరు 11, ప్రభాతవార్త :** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని ఆర్గనైజర్ లోకేష్, శ్రీనివాసులు అన్నారు. సోమవారం మండల పరిధిలోని మొలగవల్లి గ్రామంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ఈ నెల 16,17వ తేదీలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ చెన్నకేశవ స్వామి రథోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే వారు ఎంట్రీఫీజు రూ.550లు ఈ నెల 15వ తేదీలోపు చెల్లించాలన్నారు. అంపియర్ నిర్ణయమే తుది నిర్ణయమని ఒక జట్టులో ఆడిన వ్యక్తులు ఇతర జట్టులో ఆడకూడదని తెలిపారు. 17న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం, సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి, శ్రీనివాసులు చేతుల మీదుగా బహుమతులు అందచేయనున్నట్లు తెలిపారు. మొదటి బహుమతి మంత్రి జయరాం రూ.51వేలు, రెండో బహుమతి మార్కెట్‌యార్డు చైర్మన్ నారాయణ రూ.25వేలు, మూడో బహుమతి హరేరామ తిక్కన్న రూ.10,116లు, నాల్గో బహుమతి లోకేష్ రూ.5116లు అందచేస్తారని తెలిపారు. వివరాలకు 9014155679,7780798441 లను సంప్రదించాలన్నారు.

## భూ హాక్కు చట్టానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తాం

**ఆత్మకూరు డిసెంబర్11, ప్రభాతవార్త:** ప్రజల ఆస్తులకు భద్రత లేని భూ హాక్కు చట్టానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపడుతామని ఆత్మకూరు న్యాయవాదుల సంఘం జనరల్ సెక్రటరి గొడుగు రవికుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని కోర్టు నుంచి న్యాయవాదులతో కలసి గౌడ్ సెంటర్ వరకు ర్యాలీగా వచ్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూ హాక్కు చట్టం భూ కబ్జాదారులకు వరంగా మారనుందని దీని వ్యతిరేకించాలన్నారు. ఈ చట్టం అమలులోకి వస్తే రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కోర్టులు 151, సినియర్ సివిల్ జడ్జి కోర్టులు 131, జూనియర్ సివిల్ జడ్జి కోర్టులు 271 ఈ కోర్టులో సివిల్ కేసులను విచారించే అర్హతను కోల్పోతాయని అన్నారు. ప్రతి మండలానికి ఒక కోర్టును ఏర్పాటు చేసి న్యాయవ్యవస్థను ప్రజలకు మరింత దగ్గర చేసి త్వరితగతిన కేసులను పరిష్కరించడానికి ప్రభుత్వాలు సహకరించాలని ఒక వైపు సుప్రీంకోర్టు చెబుతుండగానే మరో వైపు న్యాయవ్యవస్థను ప్రజలకు దూరం చేసే విదంగా ఇలాంటి చట్టాలను సహజనియ సూత్రాలకు విరుద్ధమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గిరిరాజు, కంచర్ల గోవిందరెడ్డి, అబ్దుల్ రఫిక్, వెంకటేశ్వర్లు, సుదర్శనం, రామకృష్ణ, లక్ష్మీనారాయణ, రహిమాన్, చింతలయ్య, ప్రాతకోట బాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## స్పందన సమస్యలకు తక్షణమే పరిష్కార మార్గం

**కర్నూలు మున్సిపల్, డిసెంబరు 11, ప్రభాతవార్తః** స్పందన ఆర్జీలను పరిశీలించిన తక్షణమే వాటికి పరిష్కారా మార్గాలు చూపడం జరుగుతుందని నగర పాలక సంస్థ కమిషనరు భార్గవ్‌జేత అన్నారు. ఈసందర ్భంగా స్పందనకు వచ్చే ఆర్జీలను స్వీకరిస్తు స్పందన సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. శ్రీనివాసనగర్‌కు చెందిన రాఘవేంద్ర, ఇతరులు శ్రీనివాసనగర్, గౌడ్ కాలనీ నుంచి చెన్నమ్మ సర్కిల్‌కు వెళ్లె దారిలో సిసి రోడ్లు వేయాల్సిందిగా కమిషనరును కోరారు. జోహరాపురంకు చెందిన తిమ్మన్న, ఇతరులు మునిస్వామి నగర్‌కే వెళ్ల డ్రైనేజీ నీరు కెసి కెనాల్ పక్కనే డ్రైనేజి యందు కలిసి ఆ మురుగునీరు కాలనీ యందు ప్రవేశించి కాలనీ వాసులకు ఇబ్బంది కలిగిస్తుందని వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని కమిషనరును కోరారు. ఆశోక్ నగర్‌కు చెందిన సురేష్‌బాబు తమ వీధి యందు మురుగునీటి కాల్వ చాల చిన్నదిగా ఉండి వర్షం పడినప్పుడల్లా పూడుకుపోయి ఇబ్బందికి గురిచేస్తుందని కొత్త కాల్వ నిర్మించాల్సిందిగా కమిషనరు కోరారు. సోమిశెట్టి నగర్‌కు చెందిన శ్రీనివాసులు తమ వీధి యందు సరిపడా తాగునీటి సరఫరా లేనందన కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కావునా సమస ్యపై తగు చర్యలు తీసుకొని ఒక పరిష్కారం చూపాల్సిందిగా కమిషనరును కోరారు. ఈస్పందన కార్యక్రమంలో ఎస్ఈ వేణుగోపాల్, డిప్యూటి సిటి ప్లానర్ మోహన్‌కుమార్, డిఈఈ రవి ప్రకాష్, ఏఈ జనార్ధన్ ఎంహెచ్ఓ విశ్వేశ్వర్‌రెడ్డి మేనజరు చిన్నరాముడు, ఇతర సిబ ్బంది ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## థియేటర్లలో తినిబండారాలు

## అధిక ధరలకు అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**నందికొట్కూరు, డిసెంబర్ 11, ప్రభాతవార్త:** పట్టణంలోని సినిమా థియేటర్లలో దుకాణాల దారులు తినుబండారాలు అధిక ధరలకు అమ్ముతు వినియోగదారులను ఇబ్బందులు పెడుతున్నారని వెంటనే తగు చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు, పివైఎల్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం తహాసిల్దార్ రాజశేఖర్‌బాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతు థియేటర్లలో ప్రభుత్వ నిభంధనలు పాటించడంలేదని, వాహానాల పార్కింగ్‌కు ఎలాంటి రుసుము లేనప్పటికి వసూలు చేస్తున్నారని, కొత్త సినిమాల విడుదల సమయంలో ఇష్టానుసారంగా అధిక ధరలకు టికెట్లు విక్రయిస్తున్నారని వారు తెఇపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షుడు మద్రిస్వామి, పివైఎల్ నాయకులు నాగార్జున, విక్రమ్‌రాజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గోనెగండ్లలో కార్తీక పూజలు

**గోనెగండ్ల డిశంబరు 11 ప్రభాతవార్త :** కార్తీక మాసం చివరి సోమవారం పర్వదినాన్ని పురష్కరించుకొని ఈశ్వరదేవాలయాలు భకులతో కిటకిటలాడాయి. మండల కేంద్రమైన గోనెగండ్లతో పాటు మండల పరిధిలోని గాజులదిన్నె, కులుమాల, అలువాల, హెచ్ కైరవాడి, పెద్దనేలటూరు, చిన్ననేలటూరు, వేముగోడు, గంజహళ్లి, బైలుప్పల, అగ్రహారం, గ్రామాల్లో కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా భక్తులు ఉదయం నుంచే వేడుకలను భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. ఈశ్వర దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంబల కేంద్రమైన గోనెగండ్లలోని నీలకంఠేశ్వదేవాలయంలో వీరశైవమతం ఫీఠాధిపతి శివయ్యస్వామి మహా రు ద్రాభిషేకం నిర్వహించారు. సాయంత్రం భజన కార ్యక్రమం నిర్వహించారు.

**-ఃవీరభద్రస్వామి మహోత్సవం-ః** మండల కేంద్రమైన గోనెగండ్లలో కార్తీక మాసం చివరి సోమవారం పర్వదినాన్ని పురష్కరించుకొని వీరశైవులు తమ ఇంటి ఇలవేల్పయిన వీరభద్రస్వామికి ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరశైవులు ఉదయం నుంచే పెద్ద ఎత్తున దేవాలయంలో ప్రత్యేకంగా పూలతో అలంకరించారు. స్వామివారి వీరశైవమతం ఫీఠధిపతి శివయ్యస్వామి విగ్రహానికి సుగంధపుష్పాలతో అందంగా అలంకరించారు. ఆకుపూజ, బిల్యార్చన, మహామంగళహారతి, వీరభద్రనామాష్టకం నిర్వహించారు. సాయంత్రం భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో మహిళలు, పిల్లలు, పెద్దలు యువకులు పెద్దసంఖ్యంలో పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ పాటించని అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**నంద్యాల విద్య, డిసెంబరు 11, ప్రభాతవార్త:**

నంద్యాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పట్టణంలో పలు వింతలు, విశేషాలు చోటుచేసుకుంటున్నాయి. గతేడాది కాలంగా మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహించే అధికారులు రోజుకొక హైలెట్ చేసుకుంటున్న సంఘటనలు జరుగుతున్నాయి. ఇందుకు నంద్యాల పట్టణంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు కార్యక్రమానికి ప్రోటోకాల్ పాటించని అధికారులపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్నట్లు 12వ వార్డు స్వతంత్ర కౌన్సిలరు ఖండే శ్యాంసుందర్‌లాల్ పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ప్రజలచే ఎన్నుకోబడిన నన్ను ఎమ్మెల్యే కార్యక్రమాలు నా వార్డులో జరుగుతున్నప్పటికి నన్ను పిలువకపోవడం ప్రజలను అవమానించడమే అన్నారు. అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు అనడానికి అనేక నిదర్శనలు ఉన్నాయన్నారు. నా వార్డులో సమస్యలు ఎక్కువగా ఉండడం అవి ఎమ్మెల్యే దృష్టికి పోతాయని వారు పిలువ లేదని వాపోయారు. వార్డులో కోట్లు విలువ చేసే భవనాలు కట్టుకోవడానికి అనుమతులు ఇస్తారు కాని రోడ్లు వేయరు.. కాల్వలు నిర్మించరన్నారు. అందుకే కేరళకు వెళ్లే విజ్ఞాన యాత్రను బాయ్‌కాట్ చేస్తున్నట్లు ప్రకటించారు. కళ్లముందే కనిపిస్తున్న సమస్యలను పరిష్కరించలేకపోతున్న ఈ అధికారులు ఎక్కడ అభివృద్ధి చేశారో తెలపాలని డిమాండ్ చేశారు. పట్టణంలో జరుగుతున్న ఈ సంఘటనలపై ప్రజలు గుసగుసలు చేసుకోవడం గమనార్హం.

## శివనామస్మరణతో మార్మోగిన బ్రహ్మగుండం

**వెల్దుర్తి, డిసెంబర్11, ప్రభాతవార్త :** కార్తీక మాస చివరి సోమవారం కావడంతో బ్రహ్మగుండం పుణ్యక్షేత్రం భక్తులతో కిక్కిరిసింది. వేకువ జామున నుంచే భకు ్తలు అధిక సంఖ్యాలో తరలి వెళ్లారు. పవిత్ర కోనేరులో స్నానమాచరించి కుటుంబ సమేతంగా బ్రహ్మేశ్వరస్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. కుంకుమార్చన, అభిషేకాలు జరిపించారు. అదేవిధంగా శైవక్షేత్రాలైన సిద్దనగట్టు సిద్దేశ్వరస్వామి, బొమ్మిరెడ్డిపల్లిలోని భీమలింగేశ్వరస్వామి, వెల్దుర్తిలోని పశులోని దేవాలయం, ఎంపిపి మెయిన్‌స్కూల్ వద్ద గల శివాలయంలో కార్తీకమాస కడసోమవారం కావడంతో భక్తులు ఎక్కువగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆయా ఆలయాల ప్రాంగణంలో మహిళ భక్తులు కార్తీకదీపాలను వెలిగించారు. మాలాధారణ భక్తులు సైతం ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

## కార్తిక సోమవారంతో పోటేత్తిన మల్లన్నక్షేత్రం

**(మొదటి పేజీ తరువాయి ) :** గం.3.00లకు ఆలయ ద్వారాలు తేరచి, ప్రాతకాల పూజల అనంతరం వేకువజామున గం.4.30ల నుంచి సాయంకాలం గం.4.00ల వరకు దర్శనాలు కల్పించబడ్డాయి. అదే విధంగా తిరిగి సాయంత్రం గం.5.30ల నుంచి దర్శనాలు కొనసాగాయి. ఈ రద్ది రోజులల్లో భక్తులకు స్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతుంది. అదే విధంగా రద్దిరోజులలో గర్భాలయ అభిషేకాలు పూర్తిగా నిలుపుదల చేయబడుతాయి. రెండు విడతలుగా ఆర్జిత చండీ హోమము మరియు రుద్రహోమం జరిపించబడుతున్నాయి. గర్బాలయ ఆర్జిత అభిషేకాలు, సామూహిక ఆర్జిత అభిషేకాలు నిలుపుదల చేయబడ్డాయి. భక్తుల సౌకర్యార్థం శ్రీస్వామిఅమ్మవార్ల అలంకార దర్శనం మాత్రమే అవకాశం కల్పించబడింది. అదే విధంగా కార్తికమాసంలో మొత్తం 13 రోజులు (భక్తులరద్ది అధికంగా ఉండే రోజులు) శ్రీస్వామివార్ల స్పర్శదర్శనం కూడా నిలుపుదల చేసి శ్రీస్వామివార్ల అలంకార దర్శనం మాత్రమే కల్పించబడింది.

**కార్తికదీపోత్సవం:** భక్తులు కార్తికదీపారాధన చేసుకునేందుకు వీలుగా ఆలయ ఉత్తర మాడ శివవీది మరియు గంగాధరమండపం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది.

**లడ్డుప్రసాదాలు:** కార్తికమాసంలో వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అవసరమైన సంఖ్యాలో లడ్డు ప్రసాదాలు సిద్ధం చేయబడ్డాయి. మొత్తం 10 కౌంటర్లల ద్వారా ఈలడ్డు ప్రసాదాలు విక్రయించబడుతున్నాయి.

## పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి



**బనగానపల్లె, డిసెంబరు 11, ప్రభాతవార్తః** కార్తీకమాస కడపటి సోమవారాన్ని పురస్కరించుకొని వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి పాలు ఆలయాలను దర్శించుకొని ప్రతే ్యక పూజలు నిర్వహించారు. ముందుగా గుండం శేషిరెడ్డి అయా ఆలయాలకు చేరుకోగానే ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో ఆయన పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. ఇందులో భాగంగానే ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం కృష్ణంశెట్టి పల్లె గ్రామంలో వెలిసిన పంచపాండవులలో ఒకరైన భీముడు ప్రతిష్ఠించిన శ్రీశ్రీశ్రీ భీమలింగేశ్వరస్వామి ఆలయాన్ని, నంద్యాల హౌసింగ్‌బోర్డు కాలనీలోని పాములేటి స్వామివారి ఆశ్రమంలో కొలువుదీరిన స్పటిక శివలింగాన్ని, ప్రధమనందీశ్వరుని దర్శించుకొని కుంకుమార్చనలు, అభిషేకాలు, ప్రతే ్యక పూజలను నిర్వహించారు. అనంతరం అయా ఆలయాలను దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు గుండంశేషిరెడ్డి స్వయంగా అన్నదాన వితరణగావించారు. అనంతరం ఆలయ అర్చకులు గుండం శేషిరెడ్డికి శ్రీసా ్వమివారి తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వవచనం చేశారు. గుండం శేషిరెడ్డి వెంట దాత వెంకటసుబ్బారెడ్డి, కాటసాని పుల్లారెడ్డి, మన్యం రాంబాబు, వంశీ తదితరులున్నారు.

## ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని బ్రహ్మగుండానికి పాదయాత్ర



**వెల్దుర్తి, డిసెంబర్11, ప్రభాతవార్త :** ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలనే సంకల్పంతో సోమవారం వెల్దుర్తి జర్నలిస్టు కాలనీలో వెలిసిన శ్రీలక్ష్మీవెంకటేశ్వర సద్గురు సాయినాథ అయ్యప్పస్వామి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో ఆలయం నుంచి మాలాధారణభక్తులు గ్రామపెద్దలు, పారిశ్రామికవేత్తలు, రైతులు, ప్రజలతో కలిసి మహా పాదయాత్ర చేపట్టారు. గ్రామపెద్దలు, మాజీ ఎంపిపి బొమ్మన దశరథరామిరెడ్డి, పారిశ్రామికవేత్త సాయిప్రసాద్, ఆలయకమిటీ అధ్యక్షులు బొమ్మన నాగసుదర్శన్‌రెడ్డి, హెలి ప్ంగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి. యం. హరిసింహానాయుడు, ఆలయకమిటీ సభ్యులు వి. యం. గోపినాథ్‌నాయుడు, వి. చిరంజీవి, మధు, మాలాధారణ భక్తులు హరహర మహదేవ శంభో శంకరా అంటూ శివున్ని స్మరిస్తూ స్వాముల భజన కీర్తనలు, గురవయ్యల ఢమరుక నాదం, నృత్యాల నడుమ ఈ పాదయాత్ర సిఐ కార్యాలయం, పాతబస్టాండ్, గ్రామపంచాయతీ మీదుగా శైవక్షేత్రమైన బ్రహ్మగుండానికి చేరుకుంది. అక్కడ శ్రీ కామేశ్వరిసహిత బ్రహ్మేశ్వరస్వామికి స్వయంపాకం వస్తువులు, నూతన వస్త్రాలతో పాటు అమ్మవారికి సారెను భక్తిశ్రద్దలతో సమర్పించారు. ఈ సందర్భంగా బొమ్మన దశరథరామిరెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్దికి, పంటపొలాల్లో గంగమ్మ తల్లి ప్రవహిస్తూ రైతులు ఆనందంగా ఉండాలని, వ్యాపారాలు సంవృద్ధిగా ఉండాలని, ఎలాంటి విపత్తులు రాకుండా ఉండాలనే సంకల్పంతో చేపట్టిన ఇటువంటి పాదయాత్రలో తాను పాల్గొనడం సంతోషకరమన్నారు. ఆ బ్రహ్మేశ్వరుని ఆశీస్సులతో అంతా మంచే జరగాలని వేడుకున్నామన్నారు. బ్రహ్మేశ్వరస్వామి, అమ్మవారికి వారు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందించారు. ఈ పాదయాత్రకు సంకల్పించిన వారికి ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, మాజీ ఎంపిపి బొమ్మన దశరథరామిరెడ్డి, పారిశ్రామికవేత్త సాయిప్రసాద్, ఆలయకమిటీ అధ్యక్షులు బొమ్మన నాగసుదర్శన్‌రెడ్డి, హెలి ప్ంగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి. యం. హరిసింహానాయుడు, ఆలయకమిటీ సభ్యులు వి. యం. గోపినాథ్‌నాయుడు, వి. చిరంజీవి, మధు, మాలాధారణ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటాలకు సిద్దం..!



**హొళగుంద, డిసెంబరు 11, ప్రభాతవార్త :** విద్యార్థులకు సిబిఎస్ఈ సిలబస్‌ను బలవంతంగా రుద్దడం తగదని, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటాలకు సైతం సిద్దమని కర్ణాటక నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు భీమాశంకర్ పాటిల్ అన్నారు. సోమవారం హొళగుందలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నజీర్ అహ్మద్‌తో కలిసి స్థానికంగా సిబిఎస్ఈ అఫిలియేటెడ్ సిలబస్ వల్ల నష్టపోతున్న కన్నడ, ఉర్దూ మాధ్యమాల గురించి ఆయనను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్నడ, ఉర్దూ భాషలకు సిబిఎస్ఈ సిలబస్ ఓ అడ్డంకిగా ఏర్పడిందని దీని ద్వారా కన్నడ, ఉర్దూ మాధ్యమ విద్యార్థులు తీవ్ర నష్టాలను చవిచూడాల్సి వస్తుందన్నారు. ఆర్టికల్ 350బి ద్వారా ప్రాంతీయంగా ఉండి వెనుకబాటు తనానికి గురవుతున్న కన్నడ, ఉర్దూ మరియు ఏ ఇతర ప్రాంతీయ భాషలను పిల్లల ఇష్టానుసారంగా చదువుకునే వెసులుబాటు ఉందని ఆయన హెచ్ఎంకు తెలిపారు. సిబిఎస్ఈని బలవంతంగా రుద్దడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. సిబిఎస్ఈ సిలబస్‌కు వ్యతిరేకంగా కోర్టును కూడా ఆశ్రయించేందుకు సిద్దమన్నారు. ప్రాంతీయ భాషలైన కన్నడ, ఉర్దూ భాషలను కాపాడుకోవడానికి తమ ప్రాణాలైనా అర్పించేందుకు సిద్దమని ఆయన అన్నారు. అనంతరం ఎంతో శ్రమించి తమ సమస్యను పరిష్కరించేందుకు వచ్చిన కర్ణాటక నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు భీమాశంకర్ పాటిల్, రాష్ట్ర కార్యదర్శి విజయ్‌కుమార్‌లను కన్నడ, ఉర్దూ సంఘం నాయకులు శివశంకర్ గౌడ్, గవి సిద్దన గౌడ్ తదితరులు శాలువా, పూలమాలలతో సత్కరించారు. అలాగే హెచ్ఎం నజీర్ అహ్మద్‌కు శ్రీ శరణబసవ చిత్రపటం అందించి హెచ్ఎంను, కన్నడ సంఘం నాయకులు శివశంకర్‌గౌడ్‌లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక నవనిర్మాణ సేన జిల్లా అధ్యక్షులు కీర్తి కుమార్, బళ్లారి నగర అధ్యక్షులు యువరాజు, ఉపాధ్యక్షులు వెంకటేష్, బయలురు కన్నడ సంఘం యువత నాయకులు, ఉర్దూ యువక సంఘం నాయకులు హమీద్, సుభాన్, అల్లా బకాష్, ఎస్ఎంసి చైర్మన్ సిద్దప్ప, మెంబర్లు మంగయ్య, కన్నడ ఉపాధ్యాయులు విజయలక్ష్మి, తిప్పేస్వామి, దొడ్డ బసప్ప, గ్రామస్తులు పుట్టప్ప, బసవ తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురం చెంచు గూడెంలో కార్తీక వనబోజనం



**ఆత్మకూరు డిసెంబర్11, ప్రభాతవార్త:** కార్తీకలు చివరి సోమవారం కావడంతో నల్లమలలో చెంచు గిరిజనులకు వన బోజన కార్యక్రమంను గిరిజన ఉదో ్యగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జవహార్‌నాయక్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని అమలాపురం చెంచు గూడెంలో లంబాడి హాక్కుల పోరాట సంఘం నాయకులు వివిద గిరిజన ప్రజా సంఘాల ముఖ్య నాయకుల ఆద్వర్యంలో ఈ కార్యక్రమం ప్రారంభించారు. ముందుగా గిరిజనులకు వన బోజన కార్యక్రమంను చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గిరిజన సంఘం నాయకులు మాట్లాడుతూ అంతరించి పోతున్న చెంచుల జాతిని గుర్తించి వారికి అని విదాలుగా సహాయ సహకారాలు అందించే విదంగా ముందుంటామని తెలిపారు. చెంచు గిరిజనుల అభివృద్దికి పాటుపడే విదంగా జవహార్‌నాయక్ చేస్తున్న సేవలు మరవలేనివి గిరిజన ప్రజా సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు. నల్లమల అటవీ ప్రాంతంలో నివాసం ఉంటున్న గిరిజనుల కుటుంబాలు వారి జీవితాలపై ప్రత్యేక పోరాటం చేస్తూ వారికి అని విదాలుగా సేవలు చేస్తున్న గిరిజన సంక్షేమ సంఘం నాయకులను గుర్తు పెట్టుకునే విదంగా అందరి సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్‌యార్డు డైరెక్టర్ విక్రమసింహానాయక్, శంకర్ నాయక్, రాజు నాయక్, బాలు నాయక్, విజయ్ నాయక్, సుధాకర్ నాయక్, బాలాజి నాయక్, వెంకటాపురం ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, సర్పంచ్ దేవిబాయి, తిక్కస్వామి, నాగస్వామి, హనుమంతునాయక్, సమరసత సేవ పౌండేషన్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం; వైసీపీ నాయకులు



**కౌతాళంరూరల్, డిసెంబ 11, ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యమని వైఎస్సార్సీపీ నాయకులు, జేసీఎస్ కన్వీనర్ వెంకటరామిరెడ్డి, ఉరుకుంద ఈరన్నస్వామి దేవస్థానం చైర్మన్ ఆర్. నాగరాజుగౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు మండలంలోని ఉరుకుంద గ్రామ పంచాయతీ పరిధిలోని ఉరుకుద, తిమ్మాపురం గ్రామాల్లో సోమవారం ఆంధ్రప్రదేశ్ జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేసీఎస్ కన్వీనర్ వెంకటరామిరెడ్డి, ఉరుకుంద ఈరన్నస్వామి దేవస్థానం చైర్మన్ ఆర్. నాగరాజుగౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఇప్పటికే ఉరుకుంద గ్రామ పంచాయతీకి దాదాపుగా రూ.30.36 కోట్ల వరకు ప్రజలకు వివిధ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందన్నారు. రాబోయే ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిని మరోసారి గెలిపించుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# అయన ఆత్మీయులకే అందేను శ్రీశైల మల్లన్న...?



**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబర్11, ప్రభాతవార్త :** శివ...శివా...శ్రీశైల మల్లన్న ఇదేమి చోద్యం స్వామి...!అయన ఆత్మీయులకేనా నీవు అందేది మల్లన్న...?భక్తులకేమో భహు దూరం దూరం అంటావా మల్లన్న...?నీ చెంత అందరూ సమానమే కధా...?అయన ఆత్మీయులకే అంతంతా చేరువైతావా మల్లన్న...?ఇదేనా ఆధికార దాహం అంటే..!ఇది శ్రీశైలక్షేత్రంలో అందరి నోటా కోడైకూస్తుంది. కార్తికమాసం ఓ పవిత్రమైన పుణ్యమాసం.శ్రీశైల మల్లన్న శిరసా నమామి అంటూ ఈ మాసంలో శ్రీభ్రమరాంబా,మల్లికార్జున స్వామివార్లను దర్శించుకుని తమను చల్లగా చూడవయ్యా స్వామి అని వేడుకుంటే తమ కోరికలు తీరుతాయని భక్తుల విశ్వాసం.ఈ నేపధ్యాంలోనే భక్తులు రెండు తెలుగు రాష్ట్రలే కాకుండా ఇతర రాష్ట్రల నుండి కూడా మల్లన ్న దర్శనార్ధం పెద్ద సంఖ్యాలో తరలివచ్చారు.భక్తుల రద్దిని దృష్టిలో ఉంచుకోని దేవస్థానం అధికారులు ప్రత్యేక దర్శనాలు నిలుపుదలచేసి కేవలం అలంకార దర్శనం మాత్రమే అని ప్రకటనలు గుప్పించారు.ప్రకటనలన్ని కాగితాలకే పరిమితం అయ్యాయని క్షేత్రంలో విమర్శలు వెల్లవేత్తుతున్నాయి.పిల్లి వచ్చే ఎలుక భద్రం ఎక్కడి దోంగలు అక్కడే గప్పుచుప్పు అన్న సామేతాలా అయన పరిచయ ఆత్మీయులకే గుట్టు చప్పుడు కాకుండా మల్లన్న స్పర్శ దర్శనం చేయిస్తు రూకలు బాగానే జమ చేస్తున్నారని ఆరోపణలు ఉధ్యోగుల్లో వెల్లువేత్తుతున్నాయి.ఇది ఎక్కడి నిబందనా అన ్న సందేహాలు ఉత్పన్నమవుతున్నాయి.దేవస్థాన నియమ నిబందనలన్ని వి.ఐ.పి,వి.వి.ఐ.పి,సాదరణ భక్తులకు అందరికి ఒకేలా వర్తించావా...? అంటూ గుసగుసలు వినబడుచున్నాయి. నిబందనలు తుంగలో త్రోక్కి చాటుమాటు స్పర్శదర్శనాలు

## భక్తులకేమో దూరం దూరం మల్లన్న...!

జరిపే తతంగం అంతా నిఘా నే త్రాల్లో తేరి చూస్తే గుట్టు రట్టవుతుందని కొందరు ఉధ్యోగులు వేల్లడిపరుస్తు న్నారు. ఆ శ్రీశైల మల్లన్నపైన అత్యంత విశ్వాసంతో దాతలు ఎంతో దాతృత్వంతో విరా ళాలు,కానుకలు చెల్లిస్తున్నా వారికి కనీసం సాదరణ దర్శనంకు కూడా అవకాశం ఇవ్వకపోవడం శ్రీశైలక్షేత్రంలో చర్చానీయాంశంగా మారింది.దాతలు అన్నవారికి కూడా సాధరణ దర్శనంకు అవకాశం ఇవ్వని ఉధ్యోగులు తమ అన్నవారికి అయన కనుసన్నల్లో స్పర్శదర్శనాలు చెయించటం ఏమిటని దాతలు ఉధ్యోగులను ప్రశ్నిసు_్నారు.సోమవారం ఉధయం విరాళాల కౌంటర్ వద్ద క్యూలైన్ల దగ్గర ఓ దాతకు,ఓ ఉధ్యోగికి వాదోపావాదాలు జరిగినట్టు విశ్వసనీయ సమాచారం .అత్మీయులకు చాటుమాటు స్పర్శదర్శనాలు చేయించే వారిపై దేవస్థానం పాలనాధికారి ఎటువంటి విచారణ జరుపుతాడో,వాస్తవంను నిగ్గు తేల్చుతాడా అన్న సందేహాలు కొందరి ఉధ్యోగుల్లో చర్చానీయాంశంగా మారింది.ఎది ఎమైనప్పటికి మల్లన్న చెంత అందరికి ఒకే షరత్తులు వర్తిస్తాయి అనే సంకేతం తెలపడంలో ఉధ్యోగులు విఫలమవుతున్నారన్నా విమర్శలు వేల్లువేత్తుతున్నాయి.అదికారం ఉంది కదా అని మల్లన్న చెంత తమ పెత్తనం చెలాయిస్తే తగిన పలితం కూడా చవిచూడాల్సి వస్తుందని పలువురు భక్తులు సూచనలు చెస్తున్నారు.క్షేత్ర పాలనాధికారి ఈ చాటుమాటు విషయంపై ఎటువంటి విషాయాలు వెలుగులోకి తేస్తాడో ఉధ్యోగులు,దాతలు,భక్తులు వెచిచూడాల్సి ఉంది.

## రైతుసంఘం అఖీల భారత కౌన్సిల్ సమావేశాలు జయప్రదం చేయండి



**దేవనకొండ, డిసెంబరు 11,ప్రభాతవార్త :** దేశంలో అనేక రైతాంగ పోరాటాలకు నాయకత్వం వహించి విజయాలకు దిక్సూచిగా నిలిచిన అఖీల భారత రైతుసంఘం కౌన్సిల్ సమావేశాలు ఈనెల 15,16,17వ తేదీల్లో కర్నూలు నగరంలో జరగబోతున్నాయని ఈ సమావేశాలు జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్,రైతుసంఘం మండల కార్యదర్శి సూరి,సిఐటియు మండల కార్యదర్శి అశోక్,సీనియర్ నాయకులు నాగేష్‌లు కోరారు. సోమవారం మండల కేంద్రంలో స్థానిక హమాలీ వర్కర్స్ యూనియన్ కార్యాలయం నందు రైతుసంఘం అఖీల భారత కౌన్సిల్ సమావేశాల పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రవేశపెట్టిన నల్లచట్టాలకు,కార్పొరేట్ వ్యవసాయానికి,దేశంలో పాలకులు పరిశ్రమలనే కాకుండ వ్యవసాయాన్ని కూడా ఆదానీ,అంబానీకి అప్పచెప్పాలన్న దుర్మార్గమైన కుట్రలకు వ్యతిరేకంగా విరోచిత పోరాటాలు నిర్వహిస్తున్నామని భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలకు నాందిగా కర్నూలు నగరంలో జరగబోయే కౌన్సిల్ సమావేశాలు వేదిక కాబోతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో జరగబోయే కౌన్సిల్ సమావేశాలను మండల రైతాంగం జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు నాగరాజు,రాయుడు,రాముడు,మహేంద్ర,మహేష్,రంగస్వామిలు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్దే జగనన్న లక్ష్యం..

:- బొందిమడుగుల ఎంపిటిసి జల్లా సుంకన్న



**తుగ్గలి, డిసెంబరు 11,ప్రభాతవార్త :** గ్రామాల అభివృ ద్దే జగనన్న లక్ష్యమని బొందిమడుగుల ఎంపిటిసి జల్లా సుంకన్న, ముడియాల ఈశ్వర్‌రెడ్డిలు అన్నారు. సోమవారం మండల పరిధిలోని బొందిమడుగుల గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులను భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎంపిటిసి మాట్లాడుతూ బొందిమడుగుల గ్రామంలో పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ సహ కారంతో అనేక అభివృద్ది పనులు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గ్రామాల అభివృద్దితో పాటు నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ది చెందేందుకు నవరత్నాల ద్వారా అనేక సంక్షేమ పథకాలను ప్రతి గడపకు అందించారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి పేదవాడు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో అనుభవజ్ఞులైన వైద్యులచే వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసి మరింత మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ హాస్పిటల్‌లో చికిత్స అందించడం జరుగుతుందన్నారు. హంద్రీనీవా కాలువ ద్వారా చెరువులకు నీళ్లను మళ్లించడం జరిగిందన్నారు. నాడు-నేడు పనుల్లో భాగంగా పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలుగా తీర్చిదిద్దిన ఘనత సిఎం జగన్‌దేనన్నారు. వైసిపినాయకులురామకృష్ణ,లాలు,మద్దయ్య,నాగేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి జగనన్న కట్టుబడి ఉన్నారు



**ఆదోనిటౌన్, డిసెంబ ర్11, ప్రభాతవార్త;** ప్రజా సంక్షేమానికి జగన న్న కట్టుబడి ఉన్నారని, జగనన్న రాజ్యాన్ని మర లా ప్రజలు కోరుకుంటు న్నారని, ప్రజల సంక్షేమమే జగనన్న ధ్యేయ మని, వాడవాడలా అభివృద్ధి జగనన్నతోనే సాధ్య పడిందని మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంతమ్మ, పార్టీ సీనియర్ నాయకులు చంద్రకాంత్‌రెడ్డి, జేసీఎస్ టౌన్ కన్వీనర్ వెల్లాల మధుసూదనశర్మ పేర్కొన్నారు. ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం పట్టణంలోని 28వ వార్డు ఇన్‌చార్జి అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంతమ్మ, జేసీఎస్ టౌన్ కన్వీనర్ వెల్లాల మధుసూదనశర్మ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేద, బడుగు, బలహీనవర్గాలకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అమ్మ ఒడి, వసతి దీవెన, పొదుపు మహిళలకు రుణమాఫీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు భరోసా, జగనన్న ఆసరా, జగనన్న గోరుముద్ద, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎంకే దక్కింద న్నారు. ఆంధ్ర రాష్ట్రాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడంలో సీఎం సఫలీకృతుడయ్యాడని చెప్పారు. మరొకసారి జగన్‌మోహన్‌రెడ్డికి అవకాశం ఇచ్చి గెలిపించుకుందామని పిలుపుని చ్చారు. అనంతరం వైఎస్సార్సీపీ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చంద్రకాంత్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ బాలాజీ, టౌన్ కన్వీనర్ వెల్లాల మధుసూదనశర్మ, మున్సిపల్ ఏఈ రాజశేఖర్‌రెడ్డి, వార్డు కన్వీనర్లు బసవరాజు, మహబూబ్‌బాషా, రామదాసు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## గ్రంధాలయ స్థల ఆక్రమణలపై పోలీసులకు ఫిర్యాదు



**నందికొట్కూరు, డిసెంబర్ 11,ప్రభాతవార్త:** పట్టణంలోని మిడుతూరు రోడ్డు నందు గల శిథిలమైన గ్రంథాలయ స్థలాన్ని కొంత మంది ఆక్రమించుకొని బంకులు, దుకాణాలు ఏర్పాటు చేయడంపై గ్రంథాలయా ధికారి మురళీధర్ సోమ వారం పోలీసులకు ఫిర్యా దు చేశారు. దీంతో ఎస్సై ఉశేన్‌సాహెబ్ దుకాణాల దారులను పిలిపించి గ్రంథాలయ స్థలంలో దుకాణాలను బంకులను తీసివేయాలని, ఇది చట్టరిత్యా నేరమని ఎవరికి ఇబ్బంది లేకుండా బయట ప్రాంతంలో ఏర్పాటు చేసుకోవాలని వారికి ఎస్సై సూచించినట్లుగా గ్రంథాలయాధికారి తెలిపారు.

## బిజెపి మండల అధ్యక్షులుగా నరసప్ప



**ఆస్పరి, డిసెంబరు 11,ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో ప్రతి మండలాలకు నూతన బిజెపి మండల అధ్యక్షులను నియమిస్తున్న సందర్బంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ ఆద్వర్యంలో ఆస్పరి బిజెపి మండల అధ్యక్షులుగా నరసప్పను నియమించడం జరిగిందని ఆయన సోమవారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షునిగా ఎస్‌సి మోర్చ రాష్ట్ర సభ్యులుగా నియమించడం పట్ల పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ బిజెపి పార్టీని బలోపేతం చేస్తానన్నారు.

## బాబు వస్తేనే మనకు భవిష్యత్తు



**మద్దికెర, డిసెంబరు 11,ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారంలోకి వస్తేనే మనకు భవిష్యత్తు ఉంటుందని టిడిపి టౌన్ ప్రెసిడెంట్ గడ్డం రామాంజనేయులు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన మద్దికెరలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా గడ్డం రామాంజనేయులు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు వస్తేనే ఏపికి భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో అన్యాయాలు అవినీతి అక్రమాలకు అడ్రస్‌గా వైసిపి ఉందన్నారు. పథకాల పేరుతో నెలనెలా ప్రచారం చేయడం తప్ప ఏమీ లేదన్నారు. 2024లో టిడిపి అధికారం చేపట్టి చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతాడన్నారు. ఆంధ్రులు ఏ మూలన ఉన్నా వారి యొక్క కష్టాలను తీరుస్తాడన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంఎస్ టైలర్ భాష,ఫోటోగ్రాఫర్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ పద్మకుమార్ రోగులకు అందిస్తున్న సేవలు అమోఘం

– ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో అద్భుతమైన కంటి ఆపరేషన్లు

– ప్రభుత్వం నుంచి ఉత్తమ డాక్టర్ అవార్డును అందుకున్న పద్మకుమార్



**ఆదోనిలీగల్, డిసెంబర్11, ప్రభావాతవార్త;** ఆదోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ప్రముఖ కంటి వైద్యనిపుణులు డాక్టర్ పద్మకుమార్ రోగులకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని ఆదోని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ విషయమై కంటి వైద్య నిపుణుడు డాక్టర్ పద్మకుమార్‌ను వివరణ కోరగా ప్రతినెలా వంద వరకు కంటి ఆపరేషన్లు చేస్తున్నామన్నారు. ఈ ఆస్పత్రిలో రోగులకు అవసరమైన అన్ని సౌకర్యాలు ఉన్నాయని, వైద్యం కోసం ఎంతో నమ్మకంతో రోగులు వస్తున్నారని పేర్కొన్నారు. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా వచ్చిన రోగులకు మెరుగైన వైద్యం చేయడం జరుగుతుందన్నారు. ప్రతి 40 నుంచి 45 సంవత్సరాల ల్లోపు వయస్సుగల వారందరూ కంటి చికిత్సలు చేయించుకోవాలన్నారు. గ్లకోమా పరీక్షలు (నీటికాసులు) చేయించుకోవాలని, స్కూలు పిల్లలు ఒక సంవత్సరానికి ఒకసారి కంటి పరీక్షలు చేయించుకోవడం మంచిదని సూచించారు. కంటిలో అత్యంత ప్రధానమైన రెటీనా ఆరోగ్యంగా ఉందా... లేదా పరీక్షలు చేయించుకోవాలన్నారు. స్కూలు పిల్లలు ప్రతిరోజూ ఒక గంట సెల్‌ఫోన్‌లు, టీవీలు చూడకూడదన్నారు. షుగర్, బీపీ ఉన్న వాళ్లు కూడా కంటి పరీక్షలు తప్పనిసరి చేయించుకోవాలని, ప్రభుత్వం కూడా వైద్యంలో అన్ని సౌకర్యాఉ అదిస్తుందన్నారు. ఈయన చేసిన సేవలను గుర్తించిన ప్రభుత్వం డాక్టర్ పద్మకుమార్‌కు గతంలో ఉత్మ డాక్టర్‌గా అవార్డును కూడా అందించింది. ప్రతిఒక్కరూ కంటి జబ్బుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి



**గోనెగండ్ల డిశంబరు 11 ప్రభాతవార్త :** దివ్యాంగులు అన్ని రంగాలలో ముందుకు రాణించాలని గోనెగండ్ల ఎస్ఐ తిమ్మారెడ్డి,ఎంఈవోలు రామాంజినేయులు,నీలకంఠప్ప కోరారు.సోమవారం మండల కేంద్రమైన గోనెగండ్లలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్బంగా దివ్యాంగుల భవిత కేంద్రం దగ్గర పాఠశాల ఉపాధ్యాయులు అనురాధ,నారాయణమ్మ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో విశేష నైపుణ్యం దాగి ఉంటుందని వారికి ఉన్న అంగవైకల్యం అడ్డు కారాదని,క్రీడలు,విద్య,ఉద్యోగాలలో తమ ప్రతిభను చాటాలని కోరారు.దివ్యాంగులు గర్వించేలా జీవించే విధానంగా తల్లిదండ్రుల పాత్ర చాల ఉందని తెలిపారు.దివ్యాంగులలో దాగిన నైపుణ్యాన్ని బట్టి వారికి శిక్షణ ఇస్తే వారు మరింత ఉన్నత స్థాయికి ఎదుగుతారన్నారు. ప్రభుత్వం కూడా సహకరిస్తుందని వారు తెలిపారు.ఈ సందర్భంగా భవిత పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం ట్యాబ్‌లను అందజేసింది.అలాగే వ్యాపారి ప్రసాద్‌శెట్టి విద్యార్థులకు భోజనం ప్లేట్లను విరాళంగా ఇవ్వగా వాటిని ఎస్ఐ తిమ్మారెడ్డి పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో వ్యాపారి ప్రసాద్‌శెట్టి,గానిగ భాషా,మాలిక్‌భాష తదితరులు పాల్గొన్నారు.

## యువత చూపు ఆడుదాం ఆంధ్రవైపు..

– ఆడుదాం ఆంధ్ర క్రీడల కిట్లు పంపిణీ..



**కోసిగి, డిసెంబరు 11, ప్రభాతవార్త :** దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి క్రీడా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాడని, దీంతో యువత క్రీడా రంగం ఆడుదాం ఆంధ్రవైపు దృష్టి సారించిందని వైకాపా మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి అన్నారు.. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన ఆడుదాం ఆంధ్ర క్రీడలకు సంబందించి క్రీడా పరికరాలను మండలంలోని ఆయా సచివాలయాలకు పంపిణీ చేసారు.. ఈ సందర్భంగా ఎంపీపీ లవకుశ ఈరన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మురళీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోన్ని క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడంతో పాటు విజేతలకు సర్టిఫికెట్లు, మెమొంటోలను, నగదు పురస్కారాలతో సత్కరించనున్నారన్నారు.. ఇందుకు గ్రామంలోని 15 సంవత్సరాల పైబడిన వయసు ఉన్న బాల బాలికలు అందరినీ పోటీలలో భాగస్వాములు చేసేలా ఓపెన్ మీట్‌ను పోటీలు చేపట్టుతున్నట్లు తెలిపారు..ముఖ్యంగా యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు క్రికెట్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, బ్యాడ్మింటన్ తదితర క్రీడలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు..ఇందుకు గానూ ఈనెల 13వ తేదీ వరకు నమోదు చేసుకునే అవకాశం కల్పించిందని, ఆ తరువాత 15వ తేది నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 3వ తేదీ వరకు పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు నాడిగేని నరసింహులు, ఉరుకుంద ఈరన్న ట్రస్ట్ బోర్డు సభ్యులు బుల్లి నరసింహులు, మఠం మహంతేష్‌స్వామి, షౌకత్‌అలీ, హోళగుంద కోసిగయ్య, మాణిక్యరాజు, ముకుంద కృష్ణమూర్తి, కెయి.నరసింహులు, దొడ్డి నరసన్న, చూడి బసిరెడ్డి, మూగలదొడ్డి సోమేష్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## నిధులు లేకున్నా గ్రామాభివృద్ధికి కృషిచేస్తున్నా

:-దొడ్డిమేకల సర్పంచ్ చంద్రశేఖర్‌ఆచారి



పెద్దకడబూరు, డిసెంబర్ 11,ప్రభాతవార్త:పంచాయతీలో నిధులు లేకున్నా ఎంఎల్‌ఏ బాలనాగిరెడ్డి సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నానని ఇందుకు ప్రజల సహకారం ఎంతోఉందని మండల పరిధిలోని దొడ్డిమేకల సర్పంచ్ చంద్రశేఖర్‌ఆచారి అన్నారు.సోమవారం ఎస్‌సి కాలనలో వీధిదీపాలు లేక ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వాసులు విజ్ఞప్తి మేరకు తక్షణమే వీధిదీపాలు వేయించామన్నారు.గ్రామంలో ఏ కాలనీలో సమస్య వచ్చినా తనదృష్టికి వచ్చిన వెంటనే పంచాయతీలో నిధులు లేకున్నా ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో సొంత నిధులు ఖర్చుచేసి సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు .డ్రైనేజీ,వాటర్,విద్యుత్ వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు.భవిష్యత్‌లో ఎంఎల్‌ఏ సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు.

## మద్దిలేటిస్వామి దేవస్థానానికి బస్సు సౌకర్యం పున:రుద్ధరించండి



**మిడుతూరు, డిసెంబర్11, ప్రభాతవార్త;** ప్రముఖ వైష్ణవ క్షేత్రంగా విరాజిల్లుతున్న భక్తులకు కోరికలు తీర్చే కొంగు బంగారం శ్రీలక్ష్మి గణమద్దిలేటిస్వామి దేవస్థానానికి నందికొట్కూరు నుంచి మిడుతూరు మీదుగా బస్సు సౌకర్యం కల్పించాలని భక్తులు కోరుతున్నారు. వారంలో ప్రతి శనివారం ఆత్మకూరు, నందికొట్కూరు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు మద్దిలేటిస్వామి దేవస్థానానికి మిడుతూరు మీదుగా ఓర్వకల్ చేరుకొని ప్రయాణం సాగిస్తారు. అయితే నందికొట్కూరు నుంచి మిడుతూరు మీదుగా ఓర్వకల్‌కు తక్కువ సర్వీసులు మాత్రమే బస్సు సౌకర్యంఉంది.దీతో ప్రయాణణకులు ఓర్వకల్, బేతంచెర్ల, రంగాపరం స్టేజిలలో దిగి తిరిగి మద్దిలేటి స్వామికి ఇతర వాహనాల్లో ఎక్కి ప్రయాణం చేయాల్సి ఉంటుంది. దేవస్థానానికి భక్తులు కుటుంబ సమేతంగా ప్రయాణణంచే అవకాశాలు ఎక్కువ. కనుక స్టేజ్‌ల వద్ద బస్సు దిగి ఎక్కడ ఇబ్బంది పడుతున్నామని ప్రయాణణకులు అంటున్ననరు. నందికొట్కూరులో ఓర్వకల్ బస్సు తప్పిపోతే కర్నూలు మీదుగా మద్దిలేటి స్వామికి ప్రయాణం చేయాల్సి దీంతో అదనంగా 40 కి.మీ. దూరం పెరుగుతుంది. గతంలో ప్రతి శనివారం నందికొట్కూరు డిపో నుంచి బస్సు సర్వీసు మద్దిలేటిస్వామికి నడిపేవారు. ప్రజల సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని ఇక ఎండాకలం సమీపిస్తున్నందున భక్తుల మొక్కుబడులు చెల్లించుకునేందుకు సౌకర్యం ఉండడంతో భక్తుల రాకపోకలు కూడా అధికమవుతాయి. కనుక భక్తుల కోరిక మేరకు ప్రతి శనివారం నందికొట్కూరు నుంచి మద్దిలేటిస్వామికి బస్సుసౌకర్యం కల్పించాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## దళితులకు భూహక్కు పత్రాలు



**చాగలమర్రి, డిసెంబర్11, ప్రభాతవార్త:** చాగలమర్రి మండలంలో దళితులకు గతంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పంపిణీ చేసిన భూమి హక్కు పత్రాలను త్వరలో అందజేయనున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ సీనియర్ సహాయకులు గంగాధర ఆచారి తెలిపారు.సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డీటీ విజయ్‌కుమార్‌తో దళితుల లబ్దిదారుల జాబితాల పై సంతకాల సేకరణ చేపట్టారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గతంలో దళితులకు ప్రభుత్వం పంపిణీ చేసిన భూమికి ఎస్సీ కార్పొరేషన్ పరిధిలో మార్ట్‌గేజ్ చేయబడి ఉందన్నారు.ప్రభుత్వం భూహక్కు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎస్సీ కార్పొరేషన్ పరిధిలో మార్ట్‌గేజ్ తొలగించి లబ్దిదారులైన దళితులకు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వబడుతుందన్నారు.మండలంలోని పెద్దబోధనం గ్రామంలో 27మంది,మల్లివేములలో 4,రాంపల్లె 3,చిన్నబోధనం 3,చాగలమర్రి 1 లబ్దిదారుడు ఉన్నారని తెలిపారు.

## పిల్లలను పనిలో పెడితే కఠిన చర్యలు



**చాగలమర్రి, డిసెంబర్11, ప్రభాతవార్త:** గ్రామాల్లోని వ్యాపార సముదాయాలు ,మెకానిక్ షెడ్లు,జనరల్ స్టోర్స్ తదితర వాటిలో 18 సంవత్సరాలలోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే ఆయా యాజమాన్యాల పై కఠిన చర్యలు తప్పవని జిల్లా కార్మిక శాఖ అధికారి మురళీకృష్ణ హెచ్చరించారు.సోమవారం చాగలమర్రి పట్టణంలోని ప్రధాన వ్యాపార సముదాయాలు,మెకానిక్‌షెడ్లు,టిఫిన్ సెంటర్లలో తనిఖీలు నిర్వహించి యాజమాన్యాలకు అవగాహన కలి ్పంచారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకున్న యాజమాన్యానికి రూ.50వేలు జరిమానాతోపాటు జైలు శిక్ష కూడా ఉంటుందన్నారు.నిర్ణీత వయస్సు వరకు పిల్లలను బడికి పంపాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో న్యామతుల్లా పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే ఆడుదాం ఆంధ్ర లక్ష్యం



**కొలిమిగుండ్ల, డిసెంబర్11, ప్రభాతవార్త:** గ్రామీణ స్థాయి క్రీడాకారులను క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించడమే ఆడుదాం ఆంధ్ర ప్రధాన లక్ష్యమని ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు.సోమవారం మండల కేంద్రమైన కొలిమిగుండ్లలో గ్రామ సచివాలయాలకు క్రీడా పరికరాలను పంపిణీ చేశారు.ఒక్కొక్క గ్రామ సచివాలయానికి ఐదు రకాల ఆటలకు సంబంధించి క్రీడా పరికరాలను అందించారు.ఒక్కొక్క ఆటకు మూడు సెట్లు క్రీడా పరికరాలు గ్రామ సచివాలయంలో అందుబాటులో ఉంటాయన్నారు.ఈనెల 15వ తేది నుండి గ్రామీణస్థాయిలో క్రీడలు ప్రారంభమవుతాయని గ్రామీణస్థాయి క్రీడాకారులు పెద్దఎత్తున పాల్గొని ముఖ్యమంత్రి జగన్ ఆశయానికి అనుగుణంగా రాణించాలన్నారు.గ్రామస్థాయిలో ప్రతిభకనబరిచిన క్రీడాకారులను మండలస్థాయికి,మండలస్థాయిలో ప్రతిభను కనబరిచిన క్రీడాకారులను జిల్లాస్థాయికి అనంతరం రా ష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక చేస్తారన్నారు.ఎంతో ఉన్నత ఆశయంతో ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతి క్రీడాకారుడు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి పేరం సత్యనారాయణరెడ్డి,పంచాయతీ కార్యదర్శి రాఘవరెడ్డి,నందిపాడు సర్పంచ్ గురివిరెడ్డి,కామిని గోపాల్‌రెడ్డి,సచివాలయ ఉద్యోగులు ఇజ్రాయెల్,హమీదా,పెద్దవెంతుర్ల వెంకటేశ్వరరెడ్డి,నందిపాడు రాఘవరెడ్డి పాల్గొన్నారు.

## విధులు సక్రమంగా నిర్వహించకపోతే చర్యలు తప్పవు



**మాధవరం(మంత్రాలయం), డిసెంబర్ 11,ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల వాలంటీర్లు ప్రభుత ్వం నిర్దేశించిన పనులను సకాలంలో నిర్వహించకపోతే చర్యలు తప్పవని ఎంపిడిఓ మణి మంజరి అన్నారు.సోమవారం మండల పరిధిలోని మాధవరం,కాచాపురం, రాంపురం,చిలకలడోణ గ్రామాల సచివాలయాలను సందర్శించారు.గ్రామాల వాలంటీర్లు పనితీరుపై పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా,వైనీడ్ ్స ఏపి జగన్,పిఎంజెఏవై తదితర పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు.ముఖ్యంగా పిఎంజెఏవై పథకంలో భాగంగా ప్రభుత్వం మంజూరు చేసిన ఆరోగ్య కార్డులను లబ్దిదారులకు అందించాలన్నారు. ఈ విషయాలపై వాలంటీర్లు నిర్లక్ష్యం వహిస్తే తప్పకుండా వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వీరివెంట ఈఓఆర్‌డి ప్రభావతి,పంచాయతీ కార్యదర్శులు వేణుగోపాల్,ఇస్రత్‌భాష తదితరులు ఉన్నారు.

## బడిఈడు పిల్లలను బడిలో ఉండాలనీ ఆటోలో విస్తృతంగా ప్రచారం చేస్తున్న అధికారులు



**పగిడ్యాల, డిశంబరు 11,ప్రభాతవార్త :** వందశాతం బడిఈడు పిల్లలు బడిలో ఉండాలనీ కోరుతూ ఆటోలో విస్తృతంగా ప్రచారానికి మండలస్థాయి అధికారులు సోమవారం శ్రీకారం చుట్టారు.మండల అభివృద్ధి అధికారి బివి.రమణ ఆధ్వ ర్యంలో వందశాతం బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలనీ బడిబయట ఉండరాదనీ ప్రజలలో అవగాహనకల్పించేందుకుగాను మండల పరిధిలోని బీరవోలు, ఆంజనేయనగర్ గ్రామాల్లో పర్యటించారు. ఇంటింటికి తిరుగుతున్నారు. ఈనేపథ్యంలో ప్రజలచేత జీఆర్ఈ ప్రతిజ్ఞచేయిస్తున్నారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి బివి.రమణ, మండల విద్యాధికారి పి.సుభాన్ మాట్లాడుతూ బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలనీ పిల్లలందరు బడికివెళ్తూ 10వతరగతివరకు చదువు కొనసాగించాలనీ అన్నారు. సర్పంచ్ శేషన్న,మండల విద్యాధికారి -2,మురళీమోహన్‌రెడ్డి, ఈఓఆర్‌డి నాగేంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి,సిఆర్‌పి శ్రీనివాసులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## రేపటి నుండి ఎండు మిరప క్రయవిక్రయాలు

**ఆదోని రూరల్, డిసెంబరు 11,ప్రభాతవార్త**

పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డు నందు ఈ నెల 13వ తేదీ(రేపటి) నుండి ఎండు మిరప క్రయవిక్రయాలు ప్రారంభమ వుతాయని మార్కెట్‌యార్డు చైర్మన్ మజ్‌హర్ అహ్మద్ సోమవారం విలేకర్లకు తెలిపారు. కావున రైతులు ఎండు మిరపకాయలు అమ్మ కం నిమిత్తం దూర ప్రాంతాలకు వెళ్లి వ్యయప్ర యాసాలకు గురికాకుండ పట్టణంలోనే మార్కెట్‌యార్డు నందు మంచి ధరలకు అమ్ముకోవాలని రైతులను కోరారు.

**డాక్యుమెంటు పోయినది**

షేక్ అఫ్రోజ్ జహా, భర్త: షేక్ అబ్దుల్ రహిమాన్, శ్రీరామ్‌నగర్, ఆత్మకూరు అను నేను నా ద్వార ఇచ్చిన ప్రకటన ఏమనగా అద్దె ఇంటి నుంచి సొంతింటికి వెళ న్నపుడు మార్గం మధ్యలో సంబంధించిన డాక్యుమెంటు పోయినది సర్వే నెంబరు: 19, విస్తీర్ణం : 3 ఎకరాల 7 సెంట్ల భూమి ఆత్మకూరులో ఉంది. 'డాక్యుమెంట్స్ నెంబరు: 1539/2016, 1541/2016, 1540/2016, 1334/2016, 1390/2008. కావున ఈ డాక్యుమెంట్స్ దొరికిన వారు ఈక్రింది చిరునామాకు సంప్రదించ వలసినది విన్నపం.

**జి.ఎండి.హబీబూర్ రహిమాన్**

అడ్వకేట్, అబ్దుల్‌ఖాన్ ఎస్టేట్, కర్నూలు

